అల్లూరి సీతారామరాజు విశాలాంధ్ర పార్వతీపురం మన్యం
పేజి నెం. 7
శనివారం 23, మార్చి 2024

ప్రతి పౌరుడు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో రెండు కంపార్ట్మెంట్లు ఉంటాయని ఒకటి అసెంబ్లీకి మరొకటి పార్లమెంటుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాలో పేరును సరిచూసుకొని ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డులను వెంట తీసుకొని వెళ్లాలన్నారు. వాటర్ ఐడి కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఎంప్లాయ్ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాస్ బుక్ వీటిలో ఏ ఒక్కటి నైనా వెంట తీసుకొని వెళ్లి ఓటు నమోదు చేయాలన్నారు. అరకు నియోజకవర్గంలో 304 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు, మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని చెప్పారు. అనంతరం ఓటు హక్కు వినియోగం పై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, తాసిల్దార్ సుధాకర్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి రహీం, సోమేశ్, పలువురు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి సిమెంట్ లారీ బోల్తా : డ్రైవర్ మృతి

బోడ కొండమ్మతల్లి ఘాట్‌రోడ్‌లో ఘటన

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి ఘాట్ రోడ్లో అదుపు తప్పిన సిమెంటు లారీ పల్టీలు కొట్టింది. సీలేరు ప్రాంతం నుండి గూడెం చింతపల్లి, లంబసింగి కొండ రహదారి మీదుగా మైదాన ప్రాంతానికి వెళ్తున్న సిమెంట్ లారీ బోడ కొండమ్మ తల్లి ఆలయ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం గురువారం ఎన్టీఆర్ జిల్లా జగ్గంపేట నుంచి నర్సీపట్నం, చింతపల్లి, గూడెం కొత్త వీధి మీదుగా సీలేరు వెళ్లిన సిమెంట్ లారీ సిమెంట్ అన్లోడ్ చేసి జగ్గంపేట తిరుగు ప్రయాణంలో గురువారం అర్ధరాత్రి తురబాడ గ్రామ సమీపంలో గల ప్రమాదకరమైన మలుపు వద్ద సిమెంటు లారీ అదుపుతప్పి లోయలోకి పల్టీ కొట్టింది.. సిమెంటు లారీలో డ్రైవర్ రత్నరాజు (32) సంఘటన స్థలంలోనే మృతి చెందగా, సహాయకుడు కే కొండబాబు తీవ్రంగా గాయపడ్డాడు. చింతపల్లి, నర్సీపట్నం ల వైపు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు సంఘటనను గుర్తించి తీవ్ర గాయాల పాలైన కొండబాబును అంబులెన్స్ సహాయంతో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని అరుకు సంతబయలు పంచాయతీ కేంద్రంలోని జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందిన సంఘటన. దీనికి సంబంధించి వివరాలు అరుకు సంతబయలు నేరుడువలస గ్రామానికి చెందిన మండకుర్తి రవికుమార్(34) తన ఇంటి నుంచి బయలుదేరి చెల్లెలి ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవడానికి కోసం మీ-సేవకు బయలు దేరారు. మీ-సేవ ప్రతినిధులతో సంప్రదించిన ఆయన చెల్లెలిని తీసుకురావడానికి తన ఇంటికి స్కూటీపై బయలుదేరారు. స్కూటీపై బయలు దేరి వెళ్తుండగా అటువైపూగా వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రక్తం మడుగులో అక్కడిక్కడే మృతి చెందారు. మృతుడికి తల్లిదండ్రులతోపాటు అన్న, చెల్లెలు ఉన్నారు. విశాఖపట్నంలోని ప్రైవేటు దుకాణంలో మృతుడు కంప్యూటర్ల మరమ్మతు పనులు చేస్తూ ఉపాధిని పొందుతున్నారు. మృతుడి ఇంటికి 100 మీటర్ల దూరంలో జరిగిన సంఘటనతో కుటుంబీకులు మృతదేహం వద్ద చేరుకుని బోరున విలపించారు. సంఘటన స్థలంలో చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని అరకు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోరుకొండలో శరవేగంగా జియో టవర్ నిర్మాణ పనులు

విశాలాంధ్ర-చింతపల్లి : అత్యంత మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీ పరిధిలోని కోరుకొండ గ్రామ సమీపంలో జియో టవర్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ టవర్ నిర్మాణం వలన ఈ పంచాయతీ పరిధిలో సుమారు 18 గ్రామాలతో పాటు, పంచాయతీని ఆనుకొని ఉన్న పక్క రాష్ట్రమైన ఒరిస్సా ప్రాంత ప్రజలకు సెల్ సంకేతాలు అందుబాటులోకి రానున్నాయి. కోరుకొండ, కుడుముల, గిల్లలబంద తదితర గ్రామాలలో ఎయిర్టెల్ ఉన్నతాధికారులు టవర్ల నిర్మాణం చేపట్టి సెల్ సంకేతాలు అందించినప్పటికీ ఆన్లైన్ సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. జియో టవర్ నిర్మాణం పూర్తి చేసి సెల్ సంకేతాలు అందుబాటులోకి వస్తే దాదాపుగా ప్రభుత్వ సేవలు ఆన్లైన్లో చేసేందుకు వెసులుబాటు ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవల నిమిత్తం గతంలో సుమారు 15 కిలోమీటర్ల దూరమైన ఎర్ర గొప్ప వద్దకు వెళ్లి సేవలు పొందే వారమని, ఎయిర్టెల్ సేవలు అందుబాటులోకి రావడంతో కొంతమేర ప్రభుత్వ సేవలు సులభతరం కావడం జరిగిందని, జియో ఉన్నత అధికారులు వీలైనంత త్వరలో ఈ టవర్ పనులు పూర్తి చేసి సెల్ సంకేతాలు అందుబాటులోకి తీసుకురావాలని బలపం పంచాయితీ ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలి

రాజకీయ పార్టీ నాయకులతో అదనపు ఎస్పీ రాహుల్ మీనా సమావేశం

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు పోలీస్ స్టేషన్లో రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని అదనపు ఎస్పీ, చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. చింతూరు పోలీస్‌స్టేషన్ అవరణలో మండలంలోని వైసీపీ, టీడీపీ, భాజపా, సీపీఎం, సీపీఐలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులను ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీలో ఎన్నికల నియామవళిని అన్ని పార్టీల నాయకులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు మూడు రోజుల ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు తీసుకోవాలని సూచించారు. లౌడ్ స్పీకర్లు వాడే సమయంలో సౌండ్ తక్కువగా పెట్టుకోవాలన్నారు. ప్రచార కార్యక్రమాలు ఏమైనా ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీల నాయకులు జాగ్రత్తలు తీసుకోవాలని, అల్లర్లు, గొడవలు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీల ప్రచారం సందర్భంగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చింతూరు సీఐ గజేంద్ర కుమార్, ఎస్సై శ్రీనివాస్ రావు, మోతుగూడెం ఎస్సై గోపాల రావు, పోలీస్ సిబ్బంది, నాలుగు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పాడేరు ఎమ్మెల్యే టికెట్ టీడీపీకే కేటాయించాలి

విశాలాంధ్ర-సీలేరు : పాడేరు ఎమ్మెల్యే టికెట్ టీడీపీకే కేటాయించాలని అరకు పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి నక్కా తిరుమలరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలో భాగంగా పాడేరు టికెట్ బిజెపి కేటాయిస్తే టీడీపీ కార్యకర్తలు మనోభావాలు దెబ్బతింటాయన్నారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని టికెట్ టీడీపీకి కేటాయించాలన్నారు. గ్రామ స్థాయిలో కనీసం గ్రామానికి పదిమంది కూడా లేని బిజెపికి పాడేరు టికెట్ కేటాయిస్తే వైసిపి గెలుపు అతి సులువు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ అధిష్టానం అలోచించి టికెట్‌ను తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని, అలాగే నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలకు ఐదేళ్లుగా అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి టికెట్ ఖరారు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర-హుకుంపేట : క్షయ వ్యాధి నిర్మూలణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉప్ప పిహెచ్ వైద్యాధికారులు సౌమ్య, రేఖ పేర్కొన్నారు. శుక్రవారం ఉప్ప పీహెచ్ సి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రాణాంతక వ్యాధి కాదని గతంలో క్షయకు మందులు లేక పోవటంతో అనేకులు మృతి చెందారని ఇప్పుడు అటువంటి సమస్య లేదని పేర్కొన్నారు. రెండు వారాల పాటు దగ్గు ఉన్నవారు క్షయ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్న వారు వెంటనే స్థానిక ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్ష లు నిర్వహించుకోవాలని కోరారు. గ్రామాల్లో క్షయ వ్యాధి ఒక వ్యక్తికి ఉంటే అది సూమారు 12 నుంచి 15 మంది వరకు సంక్రమించే ప్రమాదం ఉందాని దీనిని గుర్తించి అనారోగ్యల కు గురైన వారు రక్త పరీక్షలతో పాటు క్షయ నిర్ధారణ వ్యాధి పరీక్షలు కూడా నిర్వహించుకోవాలని పేర్కొ న్నారు. ఆసుపత్రిల్లో క్షయ వ్యాధి నిర్ధరాణ కేంద్రాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ సదానందం, ల్యాబ్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ధనరాజుమజ్జి , ఎం పి హెచ్ ఓ, హెచ్.వి, ఏ ఎన్ ఎం, ఎం ఎల్ హెచ్ పిఎస్, హెల్త్ అసిస్టెంట్స్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పక్కాగా అమలుపర్చాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-జీ.కే.వీధి : ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అమలు పరచాలని ఎంపీడీఓ ఉమామహేశ్వ ర రావు అన్నారు. ఎస్ ఐ అప్పలసూరి ఆధ్వర్యంలో వాలంటీర్ లు, కార్యదర్శులతో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వీడీ శివయ్య, ఎన్నిసి మోడల్ అధికారి వారి ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు పరచాలన్నారు. నియమావళి అమలు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు ప్రసారాలలో వాలంటీర్లు ఎవరూ పాల్గొనరాదని సూచించారు.

నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

జమాతే ఇస్లాం హింద్ సహకారంతో నిరుపేద కుటుంబాలకు స్థానిక ముస్లిం కమిటీ సరుకులు అందజేత

విశాలాంధ్ర-చింతపల్లి : ముస్లింలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసాన్ని (పర్వదినాన్ని) పురస్కరించుకుని మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు స్థానిక ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం విధిగా ఇచ్చే ఫిత్రా రూపంలో విశాఖకు చెందిన జమాతే ఇస్లాం హింద్ వారు ఈ నిత్యవసర సరుకులను పంపించడం జరిగిందని, ఆ నిత్యవసర సరుకులను (25 కేజీల బియ్యం, ఐదు కిలోల గోధుమపిండి, కేజీ నూనె, ఇతర నిత్యవసర సరుకులు) గ్రామంలోని 15 నిరుపేద కుటుంబాలకు ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, మజీద్ ఇమామ్ ఎండి ముజీబ్ లతో కలసి స్థానిక మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఉప సర్పంచ్ నూరు బాబు చేతుల మీదుగా కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈవీఎంల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడానికి పకడ్బందీ ఏర్పాటు చేయాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులకు, పోలింగ్ సిబ్బందికి సామగ్రిని పంపిణీ చేయడానికి సులువుగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాహనాలు రావడానికి వెళ్లడానికి అనువుగా ఉండే విధంగా సిద్ధం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిఈ అనుదీప్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక కేటగిరి ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రత్యేక కేటగిరీ ఉపాధ్యాయులకు ఎన్నికల విధులనుండి మినహాయింపు యివ్వాలని జిల్లా రెవిన్యూ అధికారిని కోరినట్లు ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. గర్భిణీస్త్రీలు, చంటిబిడ్డలకు ఫీడింగ్ చేసే ఉపాధ్యాయినులు, 60శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం గల విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, కాన్సర్ మరియు పూర్తిగా ఆశక్తులైన ఉపాధ్యాయులను, జూన్ 2024 నాటికి పదవీ విరమణ చెందనున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినహాయించడానికి జిల్లా రెవెన్యూ అధికారి కేశవ నాయుడు అంగీకరించినట్లు బాలకృష్ణ తెలిపారు. ఒకవేళ ఆయా కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు వచ్చి ఉంటే వారు సంబంధిత రిటర్నింగ్ అధికారిని సరైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేస్తే వారిని విధుల నుండి మినహాయించడం జరుగుతుందని వారు తెలిపారు. భార్యా భర్తలు యిద్దరూ ఉద్యోగస్తులయి వారిరువురికీ ఎన్నికల విధులకు ఉత్తర్వులు వచ్చిన సందర్భంలో వారిలో ఒకరికి, ప్రధానంగా మహిళా ఉద్యోగికి ఎన్నికల విధుల నుండి మినహాయించ వలసిందిగా కోరడంజరిగిందని, దీనిని పరిశీలించడం జరుగుతుందని డీఆర్వో హామీఇచ్చినట్లు బాలకృష్ణ తెలిపారు.

మద్యం మత్తులో భార్యను చంపిన భర్త

విశాలాంధ్ర-కురుపాం : మద్యం మత్తులో భార్య గంటా అప్పల నరసమ్మను(62) అతి దారుణంగా కడుపులో పొడిచి హతమార్చిన భర్త గంటా ముసలి నాయుడు.జియ్యమ్మవలస మండలం లోని సింఘనాపురంలో దుశ్చంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న పాలకొండ డిఎస్పి జీవి కృష్ణారావు దర్యాప్తునకు ఆదేశించారు. పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిందితుడు ముసలినాయుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు

విశాలాంధ్ర-కొమరాడ : సాధారణ ఎన్నికలు నేపథ్యంలో శుక్రవారం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు కోనేరు గ్రామం వద్ద కొమరాడ రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఆర్ రమేష్ కుమార్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దులో ప్రత్యేకంగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఆంధ్రా నుండి ఒరిస్సా వెళ్లే వాహనాలను అలాగే ఒరిస్సా నుండి ఆంధ్రకు వచ్చే వాహనాలను ఉమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహనాల్లో మద్యం గాని ఎక్కువ మొత్తం నగదు తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అలాగే దేశవ్యాప్తంగా ఎన్నికల నియమావళి అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల కొరకు ఎన్నికల నియమావళి ఎవరైనా విరుద్ధంగా బ్యానర్లు గాని ఫోటోలు గాని ఏర్పాటు చేస్తే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల ప్రకారం సరిహద్దులో ఎప్పటికప్పుడు వాహనాలు తనిఖీలు చేపడుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివయ్య ఆర్ఐ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు కోడ్ తుంగలో తొక్కిన రెవెన్యూ అధికారులు

నియోజకవర్గ ఎన్నికలు కార్యాలయంలో బీరువాపై చంద్రన్న కానుక స్టిక్కర్

విశాలాంధ్ర-కురుపాం: ఎన్నికలు కమీషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలుచేయాలని నిబంధనలు ప్రకటించి వాటిని పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. వాటిని అమలు చేయాల్సిన రెవెన్యూ సిబ్బంది, నియోజకవర్గ ఎన్నికలు కార్యాలయంలో పాటించటంలేదని విమర్శిస్తున్నారు. గతం కంటే ఈసారి ఎన్నికల నిబంధనలు కఠినతరంగా అమలు చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలోలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుక స్టిక్కర్లు గతంలో తహసీల్దార్ కార్యాలయంలో బీరువాకు అతికించారు. వీటిపై చంద్రబాబు ఫోటో ముద్రించి ఉంది. నాటి నుండి నేటి వరకు అది అలానే ఉంది. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో వాటివైపు ఎవరూ కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. ప్రతి ఇంటికి అంటించి ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్టిక్కర్ సైతం అధికారులు తొలగించారు. ఎన్నికలు కోడ్ అమలుచేస్తున్న కార్యాలయంలో ఉన్న ఈ స్టిక్కర్ అధికారులకు కన్పించడం లేదా, లేక ఇవి ఓటర్లను ప్రభావితం చేయవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పోలింగు కేంద్రాలను పరిశీలిస్తున్న సెక్టోటిరియల్ అధికారులు

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు, పార్వతీపురం శాసనసభ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూ.చ తప్పకుండా ప్రతీ ఒక్కరు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అధికారులు ఎంపిడిఓ ఈశ్వర రావు,తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ లు తెలిపారు.మే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబందించి 24గంటలపాటు పరిశీలన,పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వివిధ కమిటీలు కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల ఆదేశాలు, వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఇస్తున్న అదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ మండలంలోని అందరికీ తెలియజేస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పోలింగు కేంద్రాలను సెక్టోటిరియల్ అధికారులు, రూటులను రూట్ అధికారులు, నిఘాను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లోని బిఎల్ఓలకు తగుసూచనలు తెలియజేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు చర్యలు తీసుకోవాలని కోరగా వారు కూడా గ్రామాల్లో విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా మండలంలోని సెక్టోరియల్ అధికారులుగా నియమించబడిన ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఎంఈఓలు సూరి దేముడు, వెంకట రమణ, ఆర్ అండ్ బి ఏఈ రామ్మోహన్, ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ పవన్, హౌసింగ్ జేఈ జానకీరామ్, ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న బ్యానరులు, గోడమీద రాతలు, వాల్ పేపర్స్, పార్టీల నాయకులు చిత్రాలు కలిగిన కరపత్రాలు ఉంటే పరిశీలించి తొలగించే చర్యలు తీసుకుంటున్నారు .గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు,బి ఎల్ ఓలతో పోలింగు కేంద్రాలను నిరంతరం పరిశీలన చేస్తున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ చిన్నారావు ఆధ్వర్యాన పోలీస్ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. పార్వతీపురం సీఐ రవికుమార్, ఎస్ఐ రాజేష్ లు గ్రామాలను సందర్శన చేస్తూ శాంతిభద్రతలు గూర్చి వివరిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

జిల్లా కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : ఎన్నికలలో రాజకీయ పార్టీలు ప్రచారానికి అనుమతులు తప్పనిసరని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజకీయ పార్టీలు చేసే ఇంటింటి ప్రచారంతో సహా ఎటువంటి ప్రచారానికయినా అనుమతులు ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్య క్రమాలకైనా అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉందన్నారు. నేరుగా గానీ, ఎన్కోర్ పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో సీజర్స్ అంశంపై ఎన్ ఫోర్సుమెంట్ ఏజన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పటిష్టపర్చాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్సు టీంను పెట్టాలని ఆయన ఆదే శించారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 అత్యవసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన అథారిటీ లెటర్ కలిగి ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదే శించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయం లో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి దురటన లకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. దురదృష్టవశాత్తు ఎటు వంటి దురటనలు జరిగినా తక్షణమే తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబందించిన వాస్తవ నివేదికను వెంటనే తమకు పంపాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7లో వివరాలను సరిదిద్దేందుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారం-8లను చట్టబద్దమైన విదానంలో ఈనెల 26లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడా వుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని, క్రమ పద్దతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫారం-6లను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుండి ప్రతిరోజూ తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని, ఈనివేదికలు పంపే విషయంలో ఏమాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజే యాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, ఇన్‌ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ. వెంకటరమణ, ఎస్డిసి ఆర్.వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు-జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఉద్యాన అధికారి కె.ఎస్ వరప్రసాద్, పరిశ్రమల అధికారి ఎం.వి కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు. సాయికుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఎ. రాజశేఖరరెడ్డి, జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జున రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.డి గాయాజుద్దీన్, మునిసిపల్ కమీషనర్ పాల్గొన్నారు.

ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్ ఆఫీసర్‌లకు శు క్రవారం ఎన్నికల అవగాహన సదస్సును పార్వతీపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత నిర్వహించారు. ఈ సదస్సులను విడతల వారీగా నిర్వహిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి తెలియజేశారు. అందరు ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఈవిఎం లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఓ మరియు ఏపిఓలకు కూడా మొదటి విడతలో భాగంగా ఈవిఎంలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

పలు సమస్యాత్మక గ్రామాల్లో ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యంజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బలిజిపేట మండలంలోని పలు సాధారణ, సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాలైనా బలిజిపేట, పెదపెంకి, బర్లి, వంతరాం, చిలకలపల్లి, గంగాడ, నారంనాయుడు వలస, గలావిల్లి, తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శన చేశారు. పోలింగు స్టేషన్ల భవనాలను సందర్శించి వాటియొక్క స్థితి గతులు,మౌలిక వసతులు,భద్రతపరమైన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో ఎస్పీతో పాటు పార్వతీపురం రూరల్ సిఐ కె.రవికుమార్, బలిజిపేట ఎస్ఐ వి.పాపారావు, సీతానగరం ఎస్ఐ యం.రాజేష్‌లు పాల్గొన్నారు.

మేరంగి జంక్షన్ సమీపంలో ఏనుగుల గుంపు హల్చల్

విశాలాంధ్ర-కురుపాం : గతకొద్ది రోజులుగా జనావాసాలకు దూరంగా ఉన్న ఏనుగుల గుంపు శు క్రవారం సాయంత్రం జియ్యమ్మవలస మండలం పెదమేరంగి జంక్షన్ సమీపంలో ప్రధాన రహదారిపై తిరుగుతూ హల్చల్ చేసాయి. వాహనదారులంతా కొద్దిసేపు దూరంగా వాహనాలు ఆపివేసి నిశ్శబ్దంగా ఉండిపోయారు.కొంత సమయం తర్వాత ఏనుగుల గుంపు పామాయిల్ తోటలోకి వెళ్ళటంతో రాకపోకలు సాగిస్తున్నారు.

పది పరీక్షల నిర్వహణను ఐటిడిఏ పిఓ తనిఖీ



విశాలాంధ్ర-అరకులోయ : పది పరీక్షల నిర్వహణను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆకస్మిక తనిఖీ చేసారు. కొత్త బల్లు గూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలలో జరుగుతున్న పది పరీక్షల విధానాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో అత్యవసర వైద్య సుదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. బయట వ్యక్తులు ఎవరు పాఠశాలలోకి ప్రవేశించకూడదని స్పష్టం చేశారు.

జీతాలు ఇప్పించండి మహాప్రభో...

సత్యసాయి కార్మికుల మొర

విశాలాంధ్ర-దేవీపట్నం : సత్యసాయి తాగునీటి పథకంలో కాంటాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ సక్రమంగా కార్మికులకు జీతాలు చెల్లించక కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎండా కాలం కూడా జీతాలు అందక పోతే అర్ధాకలి తో అష్టకష్టాలు పడాల్సి వస్తుందని కార్మికులు వాపోతున్నారు.ఒకపక్క భగ భగ మండే ఎండలతో భానుడు ప్రతాపం చూపిస్తుంటే త్రాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదని అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టర్లు అధికారులు తమ వైపు చూడట్లేదని ఆవేదన చెందుతున్నారు.తూర్పుగోదావరి జిల్లాలో సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సిపిడబ్ల్యు స్కిమ్ పురుషోత్తపట్నం పాత కాంట్రాక్టర్ 5 నెలలు కొత్త కాంట్రాక్టర్ 5 నెలలు కుట్రవాడ 20 నెలలు జీతాలు లేక ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండాలని జీతాలు లేక పోయిన ఇబ్బంది పడుతున్న అప్పులు పుట్టక సతమతమవుతున్న త్రాగునీరు అందిస్తున్న కార్మికులను ఇటు అధికారులు కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా ఇప్పటివరకు ఇస్తామని చెబుతూ ఇప్పుడు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చింది ఇచ్చే పరిస్థితి లేదని చెప్పి చేతులెత్తేసారని కార్మికుల వాపోయారు ఎండాకాలం వచ్చేసరికి తాగునీటి స్కీములు గుర్తుకొస్తున్నాయి దీనిపై ప్రభుత్వాలు పూర్తి దృష్టి పెట్టి తాత్కాలిక ఉపశమంలో కాకుండా శాశ్వత ప్రతిపాదనలు తీసుకువచ్చి కార్మికులను అటు స్కీములను ఆదుకోవాలని జీతాలు ఇప్పించండి ఆకలి బాద నుండి బయటపడేయాలని సిబ్బంది విన్నవించుకుంటున్నారు.

ఇస్తున్న వాడే గొప్పవాడు.. ఇస్తానని మాయమాటలు చెప్పేవారు కాదు

జడ్పిటిసి సభ్యుడు బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రస్తుతం అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలు ఇస్తున్నవాడే గొప్పవాడని, ఇస్తానని మాయమాటలు చెప్పేవారు గొప్ప కాదని అటువంటి వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ దోమలగొంది గ్రామంలో గురువారం నిర్వహించిన మేము సిద్ధం.. మా బూతు సిద్ధం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఆయనను గెలిపించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథాన పయనించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ప్రకటించిన వైకాపా అభ్యర్థులను (ఎంఎల్ఏ అభ్యర్థి మత్యరాస విశ్వేశ్వరరాజు, ఎంపి అభ్యర్థి తనూజరాణి) అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. రెండు ఓట్లు కూడా ఫ్యాను గుర్తుపై వేయాలని, చుట్టాలు, బంధువులమని వచ్చి మాయమాటలు చెప్పి తప్పు దోవ పట్టించే వారి మాటలు నమ్మవద్దన్నారు. ప్రస్తుతం ఇచ్చే వాడే గొప్పవాడని, ఇస్తాననీ మాయ మాటలు చెప్పే వాళ్ల మాయమాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్రక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్జీఓ హోంలో రీ ఓరియంటేషన్ శిక్షణ నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి జ్వరాలు గుర్తించడంపై సిబ్బంది దృష్టి సారించాలని జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ ఎం.శాంతిప్రభ స్పష్టం చేశారు. ఈమేరకు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టీ. జగన్ మోహనరావు ఆధ్వర్యంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య సహాయకులకు ఎన్జీఓ హెూంలో శుక్రవారం నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతిప్రభ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి, త్వరితగతిన జ్వరాలు గుర్తించాలని ఆదేశించారు. తద్వారా చికిత్స సత్వరమే అందించి జ్వర తీవ్రతను నియంత్రించ వచ్చని అన్నారు. రాబోయే సీజన్లో జ్వరాలను అదుపులో ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ సంసిద్ధం కావాలని, శిక్షణలో పొందిన పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందే స్థావరాలను గుర్తించడం, నియంత్రణ చర్యలు చేపట్టడంపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రీ ఓరియంటేషన్ ట్రైనింగ్ రెండు రోజులు ఉంటుందని, కీటక జనిత వ్యాదుల నియంత్రణ కార్యక్రమానికి సంబందించి ప్రతీ అంశాన్ని పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించడం జరుగుచున్నదని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎఎంఓ సూర్యనారాయణ, జిల్లా విబిడి కన్సల్టెంట్ రామచంద్రరావు, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ అప్పారావు, ఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రిజంపై సమావేశాన్ని నిర్వహించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రిజంపై ఎంపిడిఒ ఎం ఈశ్వరరావు సీతానగరం, పెదంకలం ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఐసీడీఎస్, వెలుగు అధికారులతో సమావేశం నిర్వహించారు. రక్తహీనత నివారణకు అన్ని శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఆదివారంనాడు జిల్లాలో స్పెషల్ టీం సందర్శన చేస్తున్నందున అంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంతవరకు తీసుకున్న చర్యలు గూర్చి వైద్యులు వివరించారు. దత్తత తీసుకున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలు గూర్చి వివరించారు.

ప్రశాంతంగా జరిగుతున్న పది పరీక్షలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో శుక్రవారం జరిగిన పదోతరగతి పరీక్షల ప్రశాంతంగా జరిగినట్లు మండలవిద్యా శాఖాధికారి జి.సూరిదేముడు తెలిపారు. సీతానగరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 179/181 మంది పరీక్షలు రాసారని చీఫ్ సూపరింటెండెంట్ మూడడ్ల శంకరరావు, డిపార్టుమెంట్ అధికారి ఎం శషిధర్ కుమారులు తెలిపారు. జోగమ్మపేట ప్రతిభ కళాశాలలో 172మంది పరీక్షలు రాయగా, ఒకరు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ చొక్కాపు గోవిందరావు, డిపార్టుమెంటు అధికారి జోగినాయుడులు చెప్పారు. బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 204మంది పరీక్షలు రాయగా ముగ్గురు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంటు ఇల్లా ప్రసన్నలక్ష్మి, డిపార్టుమెంటు అధికారి పి. గౌరీరాజులు చెప్పారు. పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు.ఈమూడు పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ ఉత్తర్వులను సక్రమంగా అమలు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం రాజేష్ తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు వైద్యులు తెలిపారు.

దారాలమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారాలమ్మ ఆలయం హుండీని గురువారం సాయంత్రం లెక్కించారు. ఆలయ ఈవో సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలల హుండీ ఆదాయం రూ.2.04 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో పేర్కొన్నారు. ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ముందుగా ఆలయ హుండీ లెక్కించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుంకరి విష్ణుమూర్తి, వెంకటేష్, రెడ్డి రామారావు, చిన్నబ్బాయి, మోపాడ నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రధాన అంశాలపై దృష్టిసారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రవర్తనా నియమావళి అమలుకు ముందు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు, నిర్మాణ శిలా ఫలకాలు తదితర అంశాలలో ఉన్న ఫోటోలకు, పేర్లకు సంబంధించి ఎటువంటి జోక్యం అవసరం లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి స్పష్టంగా తెలియజేసిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల నోడల్ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు సమయంలో ఏర్పాటు చేసిన నిర్మాణ శిలా ఫలకాలు, లబ్ధిదారులకు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు మొదలైన వాటిలో ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర రాజకీయ నాయకుల ఫోటోలు, సందేశాలు ఉండరాదన్నారు. ప్రవర్తనా నియమావళి అమలుకుముందు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు, నిర్మాణ శిలా ఫలకాలు మొదలైన వాటిపై రాజకీయ నాయకుల ఫోటోలకు సంబంధించి ఎటువంటి జోక్యం అవసరం లేదని వివరించారు. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత రూపొందించే విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, బోర్డింగ్ పాస్‌లు, టీకా సర్టిఫికెట్లు మొదలైన వాటిలో రాజకీయ నాయకులు, పార్టీల ఫోటోలు, సందేశాలు, చిహ్నాలు ఉండరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి మంత్రులు అధికారిక వాహనాలను ఉపయోగించడంపై పూర్తి నిషేధం ఉంటుందన్నారు. ఎన్నికల ప్రకటనకు ముందు క్షేత్రస్థాయిలో ప్రారంభమై కొనసాగుతున్న కార్యక్రమాలు కొనసాగవచ్చన్నారు. పోలీసు అధికారులకు ప్రతిపాదిత సమావేశాల వేదిక, సమయం గురించి సకాలంలో తెలియజేయాలన్నారు. అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని, ప్రతిపాదిత సమావేశం జరిగే ప్రదేశంలో నిర్బంధ లేదా నిషేధ ఉత్తర్వులు అమలులో ఉంటే, వాటిని గౌరవించాలన్నారు. ప్రతిపాదిత సమావేశాల కోసం లౌడ్‌స్పీకర్లు లేదా అటువంటి ఇతర సౌకర్యాల వినియోగానికి తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు.సమావేశాలకు భంగం కలిగించే వ్యక్తులతో లేదా అశాంతి సృష్టించే వ్యక్తులతో వ్యవహరించడంలో పోలీసుల సహాయాన్ని పొందాలన్నారు.ఏదైనా ఊరేగింపు ప్రారంభమయ్యే సమయం, ప్రదేశం, అనుసరించాల్సిన మార్గం, ఊరేగింపు ముగిసే సమయం, ప్రదేశం ముందుగానే నిర్ణయించి పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. ఊరేగింపు వెళ్లవలసిన ప్రాంతాలలో అమలులో ఉన్న ఏవైనా నిర్బంధ ఉత్తర్వులను పాటించాలని,ట్రాఫిక్ నిబంధనలు, ఇతర పరిమితులు పాటించాలన్నారు. ఊరేగింపు ప్రయాణానికి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండాలని, శాంతియుతంగా, క్రమబద్ధంగా పోలింగ్ జరిగేలా అన్ని సమయాల్లో ఎన్నికల అధికారులందరికీ సహకారం అందించాలన్నారు.ఓటరుకు ఎలాంటి ప్రేరేపణ, ఆర్థిక లేదా ఇతరత్రా అందించరాదని,ఓటర్ల యొక్క కుల, వర్గ భావాలను ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించ రాదన్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు లేదా ఏదైనా ప్రార్థనా స్థలం ఉపయోగించరాదన్నారు. స్థానిక చట్టాలకు లోబడి, యజమాని యొక్క నిర్దిష్ట అనుమతి లేకుండా, జెండా స్టాఫ్‌లు కట్టడం, బ్యానర్లు పెట్టడం, నోటీసులు అతికించడం లేదా నినాదాలు రాయడం మొదలైనవాటి కోసం ఏవ్యక్తి భూమి, భవనం, కాంపౌండ్ వాల్, వాహనాలు మొదలైనవాటిని ఎవరూ ఉపయోగించరాదన్నారు.ఇతర రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు నిర్వహించే బహిరంగ సభలు లేదా ఊరేగింపులలో ఎలాంటి ఆటంకాలు సృష్టించకూడదన్నారు. మరొక పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్న ప్రదేశాల వెంట ఊరేగింపులు చేపట్టరాదన్నారు. ఊరేగింపుదారులలో ఆయుధాలు దుర్వినియోగం చేయగల ఏ వస్తువులను కలిగి ఉండరాదు.ఇతర పార్టీలు, అభ్యర్థులు జారీ చేసిన పోస్టర్‌లను తొలగించడం, పాడుచేయడం ఉండరాదన్నారు.స్టాటిక్ లేదా కదిలే వాహనాలపై అమర్చిన లౌడ్ స్పీకర్లను ఉదయం 6 గంటలకు ముందు లేదా రాత్రి 10 గంటల తర్వాత ఉపయోగించరాదన్నారు. అధికారుల ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బహిరంగ సభలు, ఊరేగింపులలో లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదు. స సమావేశాలు, ఊరేగింపులు రాత్రి 10 గంటల తర్వాత కొనసాగించడానికి అనుమతిలేదన్నారు. ఎన్నికల నియమవళిని అంతా ఖచ్చితంగా ఆచరించాలని, దీన్ని జిల్లాలోని ఓటర్లు, ప్రజలు,నాయకులు గమనించాలని కోరారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎంఈఓ-1 సింహాచలం

విశాలాంధ్ర-పార్వతీపురం : వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పార్వతీపురం మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం అన్నారు. శుక్రవారం ఆయన నర్సిపురం లోని మూడు ఎంపీపీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు.టీచర్ల డైరీలను, లెస్సన్ ప్లాన్స్ తనిఖీ చేశారు. వర్క్ బుక్స్ పరిశీలించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, వర్క్ బుక్ కరెక్షన్స్ కూడా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్ల పాఠ్యఅంశాలను చదివించారు. చక్కగా చదివిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు లెర్న్ ఏ వర్డ్ పదాలను ప్రతిరోజు చదివించాలన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా సమయం కేటాయించి బోధించాలని టీచర్లకు సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి బోధన చేసినట్లయితే పిల్లలకు చక్కగా అర్థం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు శారద, గుల్ల అమ్మాజీ, సీఆర్ఎంటి శిరీష , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పోలింగు కేంద్రాలను పరిశీలిస్తున్న సెక్టోటీరియల్ అధికారులు

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ,పార్వతీపురం శాసనసభ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూ.చ తప్పకుండా ప్రతీ ఒక్కరు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అధికారులు ఎంపిడిఓ ఈశ్వర రావు,తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ లు తెలిపారు.మే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబందించి 24గంటలపాటు పరిశీలన,పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వివిధ కమిటీలు కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల ఆదేశాలు, వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఇస్తున్న అదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ మండలంలోని అందరికీ తెలియజేస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని పోలింగు కేంద్రాలను సెక్టోటీరియల్ అధికారులు, రూటులను రూట్ అధికారులు, నిఘాను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లోని బిఎల్ఓ లకు తగుసూచనలు తెలియజేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు చర్యలు తీసుకోవాలని కోరగా వారు కూడా గ్రామాల్లో విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా మండలంలోని సెక్టోరియల్ అధికారులుగా నియమించబడిన ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఎంఈఓలు సూరి దేముడు, వెంకట రమణ, ఆర్ అండ్ బి ఏఈ రామ్మోహన్, ఆర్ డబ్లు ఎస్ జేఈ పవన్, హౌసింగ్ జేఈ జానకీరామ్,ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న బ్యానరులు, గోడమీద రాతలు, వాల్ పేపర్స్, పార్టీల నాయకులు చిత్రాలు కలిగిన కరపత్రాలు ఉంటే పరిశీలించి తొలగించే చర్యలు తీసుకుంటున్నారు .గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు,బి ఎల్ ఓలతో పోలింగు కేంద్రాలను నిరంతరం పరిశీలన చేస్తున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ చిన్నారావు ఆద్వర్యాన పోలీస్ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. పార్వతీపురం సీఐ రవికుమార్, ఎస్ఐ రాజేష్ లు గ్రామాలను సందర్శన చేస్తూ శాంతిభద్రతలు గూర్చి వివరిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పుట్ట గొడుగులకు మంచి గిరాకీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలో శుక్రవారం జరిగిన అరుకు వారపు సంతలో గిరిజనులు పండించిన పుట్ట గొడుగులకు మంచి గిరాకీ ఏర్పడింది. రుచికరంగా ఉండటంతో పుట్ట గొడుగులను ఎగబడి కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో కవరులో రూ.100లు చొప్పున గిరిజనులు విక్రయించారు. అరకులోయ మండలంలోని నడిమివలస గ్రామానిక చెందిన ఓ గిరిజనుడు సంతలో పుట్ట గొడుగులను తీసుకొచ్చి విక్రయించారు. స్వయం ఉపాధికి ఇంట్లో సమీపంలో పుట్ట గొడుగుల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తద్వారా కాపుకొచ్చిన పుట్ట గొడుగులను కవరులో రూ.100ల చొప్పున విక్రయించారు. మన్యం పుట్ట గొడుగుల్లో పోషకాలు ఉండడంతో ఎంతో ఇష్టంగా కొనుగోలుదారులు ఎగబడి కొనుగోలు చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు

విశాలాంధ్ర- దుంబ్రిగుడ : ఎన్నికల ప్రచారంలో గ్రామ వాలంటీర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొంటే విధుల నుంచి తొలగిస్తామని మండల ఎంసీసీ నోడల్ అధికారిణి, ఎంపీడీవో జయఉమ తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎవరైన ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని, లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని ఆమె హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతూరు కేంద్రంగా ఆధునిక పరికరాలతో లేబరేటరీ ప్రారంభం

విశాలాంధ్ర-చింతూరు : ఆధునిక పరికరాలతో, చింతూరు మండల కేంద్రంలోని ఎర్రంపేటలో స్మార్ట్ లేబరేటరీ పేరుతో రక్త పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. చింతూరు ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండేలా లేబరేటరీని ఏర్పాటు చేశారు. వివిధ రకాల పరీక్షల కోసం ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అందుబాటులో కి వివిధ పరీక్షలు తీసుకొని వచ్చారు. ఈ లేబరేటరీ లో హెల్త్ ప్రొఫైల్, డయాబెటిక్ హెల్త్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, హార్ట్ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి పరీక్షలు అందుబాటులోకి తీసుకొని వచ్చారు. పరిసర ప్రాంతాల ప్రజలు సౌకర్యాలను సద్వినియం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని, నిర్వాహకులు డాక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'మనస్తత్వ శాస్త్రం, వ్యాపార నిర్వహణలో అభివృద్ధి పోకడల'పై జాతీయ సదస్సు

విశాలాంధ్ర-విశాఖపట్నం : సెయింట్ జోసఫ్ కళాశాల, సైకాలజీ, కామర్స్ మరియు మేనేజ్ మెంట్ విభాగాల ఆద్వర్యంలో మనస్తత్వ శాస్త్రం మరియు వ్యాపార నిర్వహణలో అభివృద్ధి చెందుతున్న పోకడలు" పై జాతీయ సదస్సు ప్రారంభం ఉదయం 10 గంటలకి కళాశాల సెమినార్ హాల్లో ప్రారంభమైన జాతీయ సదస్సుని ముఖ్య అతిథి ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, విశిష్ట అతిథి ఆంధ్ర వైద్య కళాశాల సైకియాట్రీ ఆచార్య, ప్రభుత్వ మానసిక వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ కే రామిరెడ్డి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తన అధ్యక్షోపన్యాసంలో ఆహూతులని స్వాగతించారు. జాతీయ సదస్సు లక్ష్యాలని వివరిస్తూ తమ కళాశాల మనస్తత్వ శాస్త్రం మరియు వ్యాపార శాస్త్రం విభాగాలు కలిసి సదస్సు నిర్వహించడం గర్వకారణమని కన్వీనర్, మనస్తత్వశాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్. డి. రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.డాక్టర్ రామిరెడ్డి తన ప్రసంగంలో సెయింట్ జోసెఫ్ సేవా కార్యక్రమాలను ముఖ్యంగా అనాధాశ్రమానికి వృద్ధాశ్రమాలకు వారు అందిస్తున్న చేయూతని ప్రశంసించారు. డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ ప్రసంగిస్తూ ఇలాంటి సదస్సుల ద్వారా నేర్చుకున్న జ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అన్వయించినప్పుడే పరిశోధనల్లో మెరుగుదల కనిపిస్తుందని, సెయింట్ జోసఫ్ కళాశాల, సమాజానికి చే స్తున్న సేవలను ప్రస్తుతించారు. ఈ రెండు రోజుల సదస్సుకి దేశంలోని ప్రముఖ విశ్వ విద్యాల యాల ఆచార్యులు వక్తలుగా విచ్చేసి మనస్తత్వ మరియు వ్యాపార నిర్వహణలు అభివృద్ధి- నూతన ఆవిష్కరణలు, వాటి ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేస్తారని, దేశంలోని ప్రముఖ విద్యా సంస్థల నుండి వందకుపైగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు మరియు వ్యాపారవేత్తలు పాల్గొంటున్నారని సదస్సుకో-కన్వినర్ కామర్స్, మేనేజ్ మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. జ్యోతి తెలిపారు. ఆర్.పావని వందన సమర్పణ చేసారు. కార్యక్రమంలో డాక్టర్ రూపాసెల్వరాజ్ సదస్సు సంచాలన చేసారు. డా. జాన్‌పాల్‌రాజ్, డాక్టర్ విజలయ శ్రీనివాస్, డా. పి.వీరభద్రస్వామి వ్యాపార సంస్థల భవిష్యత్తు వృద్ధి-అవకాశాలు మరియు సవాళ్లు అంశంపై వక్తలుగా విచ్చేసారు.డాక్టర్ హేమ,డాక్టర్ రజని, హదసా, పావని, ప్రత్యూష, డాక్టర్ అరుణ,డాక్టర్ సుధ, సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి సభ్యులు, ఎ యూ సైకాలజీ పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీను బాబు ప్రెస్ ఇన్‌చార్జ్ డా. పి. కె. జయలక్ష్మి పాల్గొన్నారు.

4200 బెల్లం ఊటలు, 140 లీటర్ల నాటు సారా ధ్వంసం

ఆంధ్ర, ఒడిశా పోలీసులు జాయింట్ ఆపరేషన్

విశాలాంధ్ర-పాచిపెంట : పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఏ ఎస్ పి సునీల్ సోరేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల పోలీసులు సంయుక్త దాడులు చేపట్టినట్లు సాలూరు రూరల్ సీఐ జి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సాలూరు రూరల్ సీఐ జి.బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర-ఒడిశా రాష్ట్రాల పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా 4 వేల రెండు వందలు లీటర్ల బెల్లం ఊటలను, 140 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి సంబంధించిన లావుడి, కాందిలి, ఒలిసి, పులిగుంట గ్రామాలలో అక్రమంగా నాటు సారాను తయారు చేయడానికి ఉంచిన బెల్లం ఊటలను, నాటు సారాను ధ్వంసం చేసి ఒడిశా రాష్ట్ర పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో సుంకి ఎస్సై, ఒడిశా పోలీస్ సిబ్బంది, పాచిపెంట ఎస్సై పి నారాయణ రావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

24న ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సౌజన్యంతో విజయనగరం శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 24వ తేదీ ఆదివారం స్థానిక బెలగాం రైతు బజారు వెనుకగల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ భవనంలో నిర్వహించబడునని సంఘ కార్యదర్శి దోర్లంకి గణపతిరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రిటైర్డ్, ప్రభుత్వ ఉద్యోగులు, ఎలక్ట్రికల్, ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు, ఈహెచ్ఎస్ కార్డు వున్నవారికి వారి డిపెండెంట్స్ కు, ఫ్యామిలీ పెన్షనర్లకు పూర్తి కంటి తనిఖీ పరీక్షలు ఉచితంగా ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గం. నుండి నిర్వహించబడునని కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.

సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగంపేట గ్రామపంచాయతీలో ఉమ్మడి పార్టీ అభ్యర్థి బోనెల విజయచంద్ర సూచనలమేరకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన టీడీపీ మినీ మ్యానిఫెస్టును, శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ క్లస్టర్ ఇంచార్జ్ బొమ్మినేని లక్ష్మణరావు, బొమ్మినాయిని శ్రీనివాసరావు, జనసేన నాయకులు కళ్ళెంపూడి ధనుంజయ నాయుడు, కళ్ళెంపూడి సత్యనారాయణలు కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి విజయ్ చంద్రను గెలిపించాలని కోరారు.

అమ్మవారి మొదటి వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గర్భగుడి పునర్నిర్మాణ మొదటి వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో కోరింది. వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 23న (శనివారం) ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించ బడునని, యావన్మంది భక్తులు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ కమిటీ ఆ ప్రకటనలో కోరారు.